19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ తకిఉద్దీన్ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ ఏఆర్ఎస్ఐగా పదోన్నతి చిహ్నం స్టార్ ను తకిఉద్దీన్ కు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన మీరు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

◆పట్టభద్రులు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆశీర్వదించాలి

◆ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) ఫిబ్రవరి 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలే పాలకులని, ప్రజలకు ఆదర్శవంతమైన వలన అందిస్తమని, పట్టభద్రులు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కరీంనగర్, అదిలాబాద్ ,నిజాంబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని గోదావరిఖనిలో పట్టబదులతో ఆత్మీయ సమ్మేళనాన్ని చేపట్టారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పట్టభద్రులను



ఉద్దేశించి మాట్లాడుతూ. .. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇప్పటికే 50 వేలకు పైగా ఉద్యోగాలను యువతకు ఇప్పించిందని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీటెక్ పట్టభద్రుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని వివరించారు. కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లోనే సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు. ఏడాది పాలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా యువతరానికి గుర్తు చేశారు.

**నిరుద్యోగులకు అండగా ఉంటా**
**- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

నిరుద్యోగులకు అండగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఫెయిల్డ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, టౌన్ అధ్యక్షుడు శివ, నాయకులు చొప్పరి సదానందం, శశిభూషణ్ కాచే, దొడ్డ బాలాజీ , వైనాల రాజు, బూడిద మల్లేష్, యువజన నాయకులు శ్రీకాంత్, ప్రవీణ్, రాజేందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, కొంతం శ్రీనివాస్ , ఆరెల్లి కొమురయ్య గౌడ్ , బంకు మల్లేష్, కోల నరస గౌడ్, నల్లెల్లి శంకరి,పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ తవ్వకం, రవాణాపై కఠిన చర్యలు

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

◆ఇసుక రీచ్‌లను పరిశీలించిన కలెక్టర్



**చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 17 :** ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామాల్లోని ఇసుక రీచ్ వాగులను ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు.సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని,నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి

2లో

### కేసిఆర్ పాలనలోనే

## తెలంగాణ సుభిక్షంగా ఉంది

◆పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దారు

◆బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** మాజీ సీఎం కేసిఆర్ పాలనలోనే తెలంగాణ సుభిక్షంగా ఉందని, పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దారని బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. సోమవారం మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండ రామాలయంలో మాజీ మంత్రి గోడిసెల రాజేశం గౌడ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ల ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు నాటారు. అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి కేసిఆర్

2లో

# రోల్ మోడల్‌గా తెలంగాణలో కాంగ్రెస్ పాలన

-ఏడాదిలో 57వేల ఉద్యోగ నియామకాలు
-యువతలో నైపుణ్యం పెంపుదలకు స్కిల్ యూనివర్సిటీ
-పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి
-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** దేశానికి రోల్ మోడల్ గా తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారంపై ద్దపల్లి పట్టణం స్వరూప గార్డనో నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో 57 వేల ఉద్యోగ ఉద్యోగ నియామకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

ఈ నెల 27 జరిగే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గీలి పించాలని కోరారు. సమావేశంలో . సమావేశంలో విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు. మణారావు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మాక్కాన్ సింగ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, . తదితరులు పాల్గొన్నారు.

**నైపుణ్యం పెంపుదలకు స్కిల్ యూనివర్సిటీ**

నిరుద్యోగ, యువతకు నైపుణ్యం పెంచేందుకు హైదారాబాద్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ అన్నారు. 317 జీఓను వెసులు బాటునుబట్టి ఉపాధ్యాయులకు సొంత జిల్లాల్లో పనిచేసే అవకాశం కల్పించామని చెప్పారు. ఉపాధ్యాయులకుపదోన్నతులు,బదిలీలప్ర కి య పారదర్శకంగా చేపట్టామని గుర్తు చేశారు. కులగణన దేశానికి దిక్సూచిగా నిలిచిందని, ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రులుమాట్లాడేతీరుసరిగా లేదని, చేతనైతే రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించితీరు తామని, అపోహాలొద్దని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చూడలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై అభండాలు వేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ స్థాయికి అభివృద్ధి జరిగేలా చేయడం జరుగుతుందని అలాగే కొందరు పనికిరాని వారు రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీ తాత హిందూ సాంప్రదాయ ప్రకారంగానే పెళ్లి చేసుకోవడం జరిగిందని అవగాహన లేని వారికి తెలియని వారికి చెప్పే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుమాల ప్రకాష్ రావు, కన్నాలమాజీ సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహార్ రెడ్డి, నాయకులు మస్రత్, ఓదెలు యాదవ్, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం కెసిఆర్ జన్మదినం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 17 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు జన్మది న వేడుకలు మండల కేంద్రంవెల్గ టూర్ అంబేద్కర్ కూడలి వద్ద పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు. వెల్గటూర్ పట్టణ అధ్యక్షు లురంగుతిరుపతిగౌడ్,ఆధ్వర్యం లో కేకు కత్తిరించి, పండ్లుపంపిణి చేశారు. ఈ కార్యక్రమంలోమండ ల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాం చంద్రం గౌడ్,మాజీ ఎఎంసి చైర్మ న్ పత్తిపాక వెంకటేష్, పెద్దూరి భరత్ కుమార్, మూగల సత్యం గుండ జగదీశ్వర్, సంకోజు తిరు మల్, బందెల రాజేష్, రామిళ్ళ సనీల్,బందెల నర్సయ్య,కుంటా ల రాజు,కుమ్మరి వెంకటేష్,బాల సాని సత్యం, ఎర్రోళ్ల మహేష్, మోకనపల్లి రాజమ్మ, పర్ష కోట య్య, మూగల భాను, షేక్ దస్త గిరి, కునమల్ల లింగమూర్తి,ఎర్రం పోషమల్లు, క్యాతం రాజేశ్వరి, తరాల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల వితరణ




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల 10 వ, తరగతి విద్యార్థులకు రోహిణి పాల డైరీ యజమాని గొల్ల రాజు వార్షిక పరీక్షలకోసం ప్యాడ్స్, పెన్నులు అందజేసిఉదారత చాటుకున్నారు. మండల విద్యాధికారి రామచంద్రం మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించేం దుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతగూడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కొప్పుల వెంక టేష్, ఎం.డి హఫీజ్,దాసరి రాజే ష్,గుండ తిరుపతి,ఎండి రఫీక్, గొల్ల రాజు,గొల్లపల్లి నరేష్, ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా సాగ్రాబీ



**చురకలు విలేకరి, కోరుట్ల, ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా కోరుట్ల పట్టణానికి చెందిన సోగ్రాభిని నియమితులయ్యారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా సొగ్రాభి నియమకపత్రాన్ని అందుకున్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన సొగ్రాభి మాట్లాడుతూ దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు దీవెనలతో తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షురాలుగా రెండో సారి అవకాశం కల్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్,వెంకటాపూర్ సత్యం రావు,మండల అధ్యక్షులు కొంతం రాజం,పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఇచ్చిన పదవికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## క్రిసెంట్ హైస్కూల్‌లో విద్యార్థులకు షీ టీంపై అవగాహన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 17 :** పట్టణంలోని సుభాష్ నగర్ క్రిసెంట్ హై స్కూల్ లో విద్యార్థులకు షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిఘా ఉంటుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్ మరియు ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**చురకలు విలేకరి వీణవంక ఫిబ్రవరి 17 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామంలోని సమ్మక్క గద్దె ల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఏపీ -15-ఏవి-8223 గల ఇసుక ట్రాక్టర్ ను ఆపి ఇసుక రవాణా చేయుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయా? అని ప్రశ్నించగా ఏమి లేవని మానేరు వాగు నుండి అక్రమంగా తరలిస్తూ అమ్మికుంటున్నాని చెప్పగా అట్టి ట్రాక్టర్ లను డ్రైవర్,ఓనర్ రేగుల తిరుపతి ని పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. మండల ఫరిధిలో గల గ్రామాల కు చెందిన ట్రాక్టర్ యజమానులు వేరే మండల ల వారు ఎవ్వరైనా వీణవంక మండలము లో అక్రమ ఇసుక రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కేసిఆర్ పాలనలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంది

**మొదటి పేజీ తరువాయి...**చేసిన పోరాటం మరువలేనిదని, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామిగా నిలిపారన్నారు. మాజీ సీఎం కేసిఆర్ పాలనలో రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉన్నారని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించారని గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డలకు మేనమామ అయ్యారని, ఆసరా పెన్షన్లు అందించి వృద్ధులు, వితంతువులు,వికలాంగులకు తోబుట్టువు అయ్యారన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. మాజీ సీఎం కేసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసి, వాల్మీకి ఆవాసంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్, ఆనందావు, పిఏసిఎస్ చైర్మన్లు మహిపాల్రెడ్డి, సందీప్రావు, ఆసీఫ్, శీలం ప్రియాంక ప్రవీణ్, ఆవారి శివకేసరి బాబు, దేవేందర్ నాయక్,జునేద్, గంగాధర్, మహేష్, లక్ష్మణ్ రావు, రాజన్న, వెంకటేశ్వరరావు, శంకర్, గంగారాం, అంజన్న, గంగాధర్, కిషోర్, శ్రీనివాస్, లక్ష్మణ్, సన్నిత్రావు, హరీష్, కమలాకర్ రావు, గంగారెడ్డి, ప్రతాప్, రిజ్వాన్, ప్రణయ్, భరత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకం, రవాణాపై కఠిన చర్యలు



**మొదటి పేజీ తరువాయి...**పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలోని శివారులో నిల్వ చేసి ఉన్న డంపు ఇసుక రిచ్ పరిశీలించారు. డంప్ చేసి ఉన్న ఇసుకను వెంటనే సీజు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, తహసిల్దార్ ఇట్యాల కిషన్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న డా. నక్కరాజు 24 గంటల "గాన స్వరాభిషేకం"

### -పోస్టర్ ఆవిష్కరించిన ఆధ్యాత్మిక ప్రముఖులు



**చురకలు విలేఖరి,జగిత్యాల ఫిబ్రవరి 17 :** జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ లో గల జవ్వాజి పుల్లయ్య గారి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం (ధర్మశాల) లో ఈ నెల 26న డా.నక్క రాజు నిర్వహించనున్న 24 గంటల గాన స్వరాభిషేకం వాల్ పోస్టర్ ను ఆధ్యాత్మిక ప్రముఖులు సోమవారం ఆవిష్కరించారు. గత 13 వసంతాలుగా నక్క రాజు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక గాన స్వరాభిషేకం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 7వ సారి 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం కార్యక్రమాన్ని వాణి నగర్ - జగిత్యాలలోని జవ్వాజి పుల్లయ్య గారి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ధర్మశాల లో నిర్వహించే ప్రయత్నం చేయడం ఆనందంగా ఉందని ఆలయ కమిటీ పర్యవేక్షకులు జవ్వాజి సందీప్ అన్నారు. భగవత్ బంధువులు అందరూ హాజరై ఈ 24 గంటల కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆధ్యాత్మిక ప్రముఖులు మాట్లాడుతూ నక్క రాజు చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను, ఆయన పొందిన అవార్డులు, డాక్టరేట్ పట్టాలను అభివర్ణిస్తూ అభినందించారు. ఈ నెల 26 బుధవారం ఉదయం 8-00 గంటల నుండి 27 గురువారం ఉదయం 8-00 గంటల వరకు ఈ "మహా సంకల్ప దృఢ నిశ్చల శివ నామ గాన స్వరాభిషేకం" జరుగు తుందని నక్క రాజు తెలియ జేశారు. భగవత్ బంధువులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, కళాకారులు, గాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి సహకరిస్తూ విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పర్యవేక్షకులు జవ్వాజి సందీప్ కుమార్, విశ్వ హిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, అయ్యప్ప స్వామి భజన మండలి సేవా ట్రస్ట్ అధ్యక్షులు నీలం దశరథ రెడ్డి, ఉపాధ్యక్షులు మార కైలాసం, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం, సీనియర్ పాత్రికేయులు, ఐజెయు జాతీయ ప్రెస్ కౌన్సిల్ మాజీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి,జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం అధ్యక్షులు గడ్డం రమేష్, ఆధ్యాత్మిక ప్రముఖులు అవారి లక్ష్మీకాంతం, అవారి రాఘవేంద్ర, బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్, రఘు, త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు నందయ్య, డాక్టర్ మారంపల్లి ఆనంద్, బానుక మహేష్, మానవ హక్కుల సంఘం సభ్యులు రాథోడ్, ప్రభాకర్, భరత్, కళాకారులు గడ్డం రమేష్, కాసర్ల భీమన్న,కోయల్ కార్‌శరత్,నక్క సునీల్, సాయి,మహిళా ఆధ్యాత్మిక ప్రముఖులు లక్క రాజు శ్రీలక్ష్మి రామారావు, అంగరి తార కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో




**చురకలు విలేఖరి, జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 17 :** జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ మరియు ఇస్లాంపుర సోమవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమం లో భాగంగా పి సి పి ఎన్ డి టి చట్టం పైన మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల సిడిపిఓ మమతా మాట్లాడుతూ..... లింగ నిర్ధారణ అనేది చట్టం నిత్య నేరమని అంతేకాకుండా ఇది సామాజిక సమతుల్యతను దెబ్బతీస్తుందని ఎట్టి పరిస్థితుల్లో లింగ వివక్షత చూపించరాదని అదేవిధంగా భృణ హత్యలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని అన్నారు. అదేవిధంగా డిసిపియు నుండి పడాల సురేష్ మాట్లాడుతూ రోజురోజుకు లింగ నిష్పత్తి తగ్గిపోతుందని ఇది ఎంత మాత్రమూ సమాజానికి మంచిది కాదని అంతేకాకుండా ఆడపిల్లల్ని మగవాళ్ళతో సమానంగా పోషించాలని వారు అన్ని రంగాల్లో ఎదగడానికి అవకాశాలను కల్పించి వారి హక్కులను కాపాడాలని అన్నారు. పిల్లల పట్ల ఏదైనా సమస్యలు వచ్చినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు తదుపరి మహిళా సాధికారత స్వప్న మాట్లాడుతు. ఆడపిల్ల అనే కారణంతో బృన హత్యలు చేయడం పాపమని ఆడవాళ్ళకి ఆడవాళ్ళే శత్రువులుగా మారుతున్నారని ఆడపిల్లల్ని రక్షించి సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి కుటుంబం ఆడపిల్లల పట్ల బాధ్యతయుతంగా ప్రవర్తిస్తూ మగ పిల్లల్ని సరైన మార్గంలో క్రమశిక్షణతో పెంచినట్లయితే సమాజంలో అనేక రకాల సమస్యలకి పరిష్కరించినట్లేనని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ లావణ్య. సఖి కౌన్సిలర్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ అంగన్వా వనిత, వసంత,రజిత టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## నిందితుడికి 45 రోజుల జైలు శిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో సోమవారం జిల్లా జడ్జి నీలిమ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడైన అలిశెట్టి బాలకృష్ణకు 45 రోజుల జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ తీర్పునిచ్చారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి రథోత్సవం



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఫిబ్రవరి 17 :** బీర్ పూర్ మండల కేంద్రంలో కొలువైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి రథోత్సవంలో ఆదిలాబాద్, నిజామాబాద్, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు వొద్దిపర్తి పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మదుచార్యులు, ఆలయ ఈవో శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ సీఎం

## కేసిఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, బీర్‌పూర్, ఫిబ్రవరి 17 :** బీర్‌పూర్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జడ్పీటిసి సభ్యులు కొల్ముల రమణ ఆధ్వర్యంలో సోమవారం మాజీ సీఎం కేసితర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మెరుగు రాజేశం, పార్టీ మండల అధ్యక్షుడు నేరెల్ల సుమన్ గౌడ్, తుంగూర్ మాజీ సర్పంచ్ శీలం లింగన్న, సింగిల్ విండో డైరెక్టర్లు సతీష్, చిగురు రాములు, సుధాకర్, మాజీ సర్పంచ్ చిక్రం రవీం దర్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివనామా గాన స్వరాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేఖరి,జగిత్యాల ఫిబ్రవరి 17 :** మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాలలో ఈనెల 26 న దృఢ నిశ్చల మహాసంకల్పశివనామ గాన 24 గంటల స్వరాభిషేకం కార్యక్రమం డాక్టర్.నక్క రాజు చే నిర్వహించనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా బుగ్గారం కు చెందిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ కరస్పండెంట్ నక్క రాజు జగిత్యాలలోని వాణినగర్ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో ఏడవసారి ఏకాదటిగా 24 గంటలపాటు స్వరాభిషేకం నిర్వహిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. నక్క రాజునూ పలువురు అభినందించారు. కార్యక్రమంలో నీలం దశరథరెడ్డి, మార కైలాసం,సిరిసిల్ల శ్రీనివాస్,జగిత్యాల ప్రేస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఆయిల్నేని శ్రీనివాస్ రావు, చుక్క గంగారెడ్డి, గాయకులు గడ్డం రమేష్, దూడ జీవన్, నక్క గంగారాం, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్,కాసర్ల భీమయ్య, ఆనందం,రఘు, రాజేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 17 :** రాయికల్ మండలం కుమ్మర్ పెల్లి గ్రామానికి చెందిన పారిపెల్లి లక్ష్మీరాజం, రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్, తలారి రాజేష్, హరీష్ రావు,గుమ్మడి భూమయ్య, సంతోష్, తిరుపతి, జలపతి, సాగర్, గంగారెడ్డి తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 17 :** రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల మనోజ్ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా రాయికల్ పట్టణ శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ భవాని దీక్షా పరులు రూ.31600 ఆర్థిక సహాయాన్ని సోమవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవాసమితి అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జోపువారు మధు,శ్రీరాముల సాయి , ప్రధాన కార్యదర్శి మోర చైతన్య,కోశాధికారి సంఘ రాము,గౌరవ అధ్యక్షులు ముంజ సుజిత్,సేవాసమితి సభ్యులు మ్యాకల భాను,బూర్ల గోపి,అనుమల్ల సాయి ,బొమ్మకంటి నవీన్,సుంటిగికర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని



సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**-రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకత్వంకు దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో సోమవారం జిల్లాలోని వివిధ హోదాల మహిళా



సంఘాల బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ జిల్లాలో సభ్యత్వం నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుతం సభ్యత్వం నమోదు ఆశించిన స్థాయిలో ఉందని, దేశంలోనే తెలంగాణ మహిళ కాంగ్రెస్ విభాగంను ముందు వరుసలో నిలబెట్టేందుకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందనే భావనతో మరింత సభ్యత్వ నమోదును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని వివిధ హోదాల్లో ఉన్న మహిళా కాంగ్రెస్ బాధ్యులు తమ తమ టార్గెట్ ను పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, జగిత్యాల ఇంచార్జి సుగుణ, పట్టణ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనితతో పాటు కోరుట్ల, మెట్ పెల్లి మహిళా కాంగ్రెస్ బాధ్యులు కవిత, హరిత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి పెగడపెల్లి మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## కోటిలింగాల శివరాత్రి

# ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరం చేయాలి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి ఆలయం, పవిత్ర గోదావరితీరంలో ఈనెల 26న జరిగే శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించేందుకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆధ్వర్యంలో మండల వివిధ శాఖల అధికారులతో సోమవారం ఆలయంలో సమావేశంనిర్వహించారు. గోదావరి స్నానాలతో పాటు, కోటేశ్వరస్వామి దర్శనం కోసం శివరాత్రినాడు అధిక సంఖ్యలో భక్తులు



వచ్చేఅవకాశంఉండ డం తో గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఎలాంటి ప్రమాదం జరగకుం డాచర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆదేశాలమేరకు భక్తులకు ఇబ్బంది కలగకుండా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించా రు.మహిళలకు దుస్తులమార్పిడి కిగదులునిర్మాణం, మూత్రశాలలు, మరుగుదొడ్లు, చలువపంది ళ్ళు,మంచినీటి సౌఖర్యం, క్యూ లైన్ల ఏర్పాటు, పారిశుద్ధ్య కార్య కార్యక్రమాల నిర్వహణ చేపట్టు టకు నిర్ణయం తీసుకున్నారు. మాజీ ఎండపల్లి పిఎసిఎస్ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ గర్భగుడి తోపాటు ఆవరణలో గ్రానెట్ రాయితో చేస్తున్న అభివృద్ధిపనుల నుపరిశీలించారు. మండలవివిధ శాఖలఅధికారులు సంయుక్తంగా కోటిలింగాలలోజరుగ బోయే శివ రాత్రి ఉత్సవాలు విజయ వంతం చేయాలని నిర్ణయించారు. తహశీల్దార్ శేఖర్,ఎంపీడిఓ వెంకటేశ్వర్రావు,పోలీస్ తదితర శాఖల అధికారులు,ఆలయ ఈ ఓకాంతారెడ్డి, నాయ కులు శైలందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మురళిగౌడ్, శ్రీకాం త్రావు,సందీప్ రెడ్డి,రమేష్, అర్చకులుపాల్గొన్నా రు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు పాటించాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు పాటించాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్



రిజిస్ట్రేషన్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని, రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకున్న పుడు ఇచ్చిన వైద్యుల మరియు సహాయ సిబ్బంది యొక్క పేర్లు మాత్రమే ఉండాలని, ఎవరైనా సిబ్బంది వెళ్ళిపోయినా కొత్తవారు వచ్చిన మళ్లీ నమోదు చేయించుకున్న తర్వాతే వారి సేవలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్స్ లో అందిస్తున్న సేవలకు టారిఫ్ బోర్డ్స్ ను తెలిపే విధంగా హాల్లో ప్రదర్శించవలెనని సూచించారు. అర్హత లేని వైద్యులను నియమించుకోరాదని, తెలంగాణ మెడికల్ బోర్డు కౌన్సిల్లో తప్పనిసరిగా నమోదై ఉండాలని తెలి పారు.ఆరోగ్య విద్యా బోధకులు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్ ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం,హెల్త్ సూపర్వై జర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు అవగాహన



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 17 :** జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నిర్వహిస్తున్న , మహిళా సాధికారత బృందం వారు, బేటి బచావో బేటి పడావొ 10 సంవత్సరాల వారోత్సవాలలో భాగంగా, గొల్లపల్లి అంగన్వాడి సెంటర్లో సోమవారం పీసీ&పిఎన్డిటి అవగాహన కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి మాట్లాడుతూ పీసీ &పీఎన్డీటీ , గురించి వివరించడం జరిగింది, మిషన్ శక్తి స్కీమ్ గురించి మహిళా సాధికారత గురించి, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారు అందించే సేవలు గురించి, సఖి గురించి , చైల్డ్ హెల్ప్ లైన్ల గురించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహనా కల్పించారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 గురించి, సఖి సెంటర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జానకి సూపర్వైజర్, జ్యోతి సూపర్వైజర్, మహిళా సాధికారత కేంద్రం టీమ్ గౌతమి జెండర్ స్పెషలిస్ట్, సఖి కేస్ వర్కర్ శారద , చైల్డ్ హెల్ప్ లైన్ మానస కౌన్సిలర్, అంగన్వాడి టీచర్స్, గర్భిణి మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## ముస్లిం ఉద్యోగులకు రంజాన్ వెసులుబాటు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు వారంతా సాయంత్రం 4 గంటలకే కార్యాలయాల నుంచి వెళ్లిపోవచ్చని ఆ ఉత్తర్వుల్లో పేర్కొందని ముస్లిం ఉద్యోగుల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

## ఘనంగా మాజీ సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 17 :** గొల్లపల్లి మండలం కేంద్రంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను గొల్లపల్లి మండలం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాజీ సీఎం చంద్రశేఖర రావు సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబందనలు పాటించాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఫిబ్రవరి 17 :** రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబందనలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత పేర్కొన్నారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని రాఘవపేటలోని పూజా రైస్ మిల్ , చిట్టాపూర్ లోని మహాలక్ష్మి రైస్ మిల్లులను సందర్శించి నిర్వహాకులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డిటీసీఎస్ ఉమపతి, ఆర్ఐ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 17 : ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నా మని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.భూ తగాదాలు,ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామ న్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమై నంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# స్కూల్ గేటు కోసం జంగ నర్సిరెడ్డి 50 వేల విరాళం

**-30 మంది విద్యార్థులకు 30 వేల రూపాయల విలువ గల స్టడీ చైర్స్ వితరణ చేసిన సిర్రం రమేష్**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 17 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటు కోసం జంగ నర్సిరెడ్డి 50 వేల రూపాయల విరాళం ఇవ్వగా 10వ తరగతి విద్యార్థులకు బండ లింగంపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవా తత్పర్యులు సిర్రం రమేష్ 30 మంది విద్యార్థిని,విద్యార్థుల కు 30 వేల రూపాయల విలువ గల స్టడీ చైర్స్ వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా సిర్రం రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో మంచి గౌరవం ఉంటుందని, గ్రామస్తులమైన తాము కూడా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల అవసరాల కోసం తప్పకుండా ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. వెంకట్ రెడ్డి దాతలు జంగ నర్సిరెడ్డి, సిర్రం రమేష్ , విద్యా కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ యూసుఫ్ , మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ దడిగెల పరశు రాం రెడ్డి , దడిగెల లక్ష్మారెడ్డి ఎల్ ఐసి జంగ నర్సిరెడ్డి , కొండే దేవి రెడ్డి , కాసరవేణి ఎల్లం , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థి నీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేఎంసీ ఏడికి వినతి పత్రం అందజేసిన మెస్ కార్మికులు

**- ఆదివారం వరకు వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరించి ధర్నా చేస్తామన్న కార్మికులు**
**- వేతనాలు ఇవ్వడం లేదని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కార్మికులు**



చురకలు ప్రతినిధి,హనుమకొండ ఫిబ్రవరి 17 : కాకతీయ వైద్య కళాశాల మెన్స్ & ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న 86 మంది హాస్టల్ వర్కర్స్ కు 7 నెలలుగా వేతనాలు చెల్లించలేదని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కాకతీయ వైద్య కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతి పత్రం అందిస్తూ ఆదివారం వరకు వేతనాలు చెల్లించనీ పక్షంలో విధులు బహిష్కరించి ధర్నా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ , బిట్ల రాము , జూపాక ప్రకాష్ , డి.రాణి, పల్లె రాజకుమారి , మానుపటి కవిత బరుపటి యాకయ్య ,మంద కవిత,హన్మకొండ బాబు , సిలువేరు సుమంత ,మేకల శైలజ పి.కోమల , సుజాత ,రషీదా అరిఫ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ఎక్సైజ్ సీఐని సస్పెండ్ చేయాలి



చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 17 : మెట్ పల్లి ఎక్సైజ్ సీఐని సస్పెండ్ చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మెట్పల్లి ఎక్సైజ్ సీఐ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఎక్సైజ్ సీఐగా నియమితులనప్పటి నుండి ఆ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉం డడం లేదని, వైన్స్ యాజమానులు నిబంధనలు ఉల్లంఘిస్తున్న పట్టించు కోవడం లేదని, ఈ విషయంపై ఉన్నతా ధికారులు స్పందించి విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మెట్పల్లి ఎక్సైజ్ సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజాఅజీమ్,మహమ్మద్ రైస్,ఎఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్,బర్ల వంశీ. తహేసీన్,పాషేప్ పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 : పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథుడు, రైతు భాంధవుడు, ఉద్యమ రథసారథి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలపల్లిలో రామాలయం వద్ద మరియు గౌసే ఆజం దర్గా వద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎం.ఎ. అతిక్ , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఖాదర్ పాషా, నాయకులు తాటిపాముల లక్ష్మయ్య గారు, మైనార్టీ నాయకులు సర్వర్ బేగ్ ,ఎస్సి సెల్ నాయకులు కన్నం నర్సయ్య ,నాయకులు బూర్ల శ్రీహరి , తగురం సతీష్ ,రజియా ,చిలుముల లక్ష్మి ,రావుల లింగమా చారి ,కన్నాల జిపి మాజీ కో అప్షన్ మెంబర్ సాజిద్ సజ్జు , మైనార్టీ యూత్ కన్వీనర్ తాఫిక్,మసీద్ కమిటీ సదర్ అసద్,దేవి శ్రీనివాస్ ,బొజ్జ శ్రీనివాస్ ,గౌస్,ఇలియాజ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ సహాయంతో ఇండ్లపై వెదజల్లిన కుంభమేళ పవిత్ర జలాలు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 17 : ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బిజెపి పార్టీ నాయకులు గణేష్ – పూర్ణిమ దంపతులు యాత్రలో భాగంగా కుంభమేళా పవిత్ర జలాలు తీసుకువచ్చి డ్రోన్ సహాయంతో ఇండ్లపై వెదజల్లారు.వివరాల్లోకి వెళ్తే ప్రయాగరాజ్ కుంభమేళా త్రివేణి సంగమం,గంగ, యమునా,సరస్వతి మరియు అయోధ్య సరయు నది మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ నర్మదా నది ధర్మపురి,గోదావరి నది 30 లీటర్ల పవిత్ర జలాలు తీసుకొచ్చి డ్రోన్ సహాయంతో గొల్లపల్లి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని ఇండ్లపైన స్ప్రే చేసిన గొల్లపల్లి మాజీ వార్డు సభ్యులు దాసరి గణేష్ – పూర్ణిమలు పవిత్ర జలాలు ఇండ్లపై వెదజల్లడంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## శివాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,ఫిబ్రవరి 17 : కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆరపేట శివాలయం ప్రాంగణంలో మొక్కలు నాటిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్...తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా ఆరపేట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో అన్ని రంగాలలో ముందించిన కేసీఆర్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపు కోవాలని రానున్న రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.

# కెసిఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

## -ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 17 :** తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం వీణవంక మండల కేంద్రం లో పాటు మండలంలోని గ్రామాలలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో ఎంతో కృషి చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్ష ను నెరవేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి పతంలో నడిపించడంలో ఆయన ఎంతో కృషి ఉంది. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాలకు ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపు కోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు రాయిశెట్టి లత శ్రీనివాస్, వోరం భానుచందర్, పొదిల జ్యోతి రమేష్ ,పోతుల నర్సయ్య, మోరె సారయ్య, అడిగొప్పుల సత్య నారాయణ,మహేష్ గౌడ్,మైనార్టీ నాయకులు ఎండి యాసిన్, రాజయ్య, ఇప్పలపల్లి మధుసూదన్ రెడ్డి, కాసర్ల సుధాకర్, నీల పున్నం చందర్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఫిబ్రవరి 17 :** కారణజన్ముడు తెలంగాణ ఉద్యమ వ్యూహకర్త, బంగారు తెలంగాణ రూపశిల్పి, అపర భగీరథుడు మన ప్రియతమ తెలంగాణ తొలిముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదినం సందర్భంగా తిమ్మాపూర్ మండలం నుస్థులపూర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్ గారి ఆధ్వర్యంలో 71వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి మిఠాయిలు,పండ్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రావుల రమేష్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించమని తెలిపారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మళ్లీ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాబంధువునిగా ప్రజలకు వారి సేవలను చేసే విధంగా ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ల్యాగల వీరారెడ్డి,బేతి శ్రీనివాస్ రెడ్డి, పెట్టం రమేష్,ముప్పిడి సంపత్ రెడ్డి, వంతడుపుల సంపత్,కనకం కొము రయ్య,పాశం అశోక్ రెడ్డి,వంగాల శ్రీని వాస్ రెడ్డి,పొన్నం అనీల్‌గౌడ్,నార్ల అశోక్, గాండ్ల శ్రీనివాస్,ల్యాగల దేవేందర్ రెడ్డి, నాయిని వెంకట్ రెడ్డి,మదన రాజేందర్, ల్యాగల బాపు రెడ్డి,దులుగంటి సంజీవరెడ్డి,నూనె సురేష్,సుద్దాల రాజేష్,బొజ్జ తిరుపతి,సుధగొని సదిగౌడ్,కిన్నర అంజి గ్రామశాఖ అధ్యక్షులు,కార్యదర్శులు మాజీ సర్పంచ్‌లు,మాజీ ఉప సర్పం చ్‌లు,మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు

# జేఎన్టీయూ అటానమస్ హెూదా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి, జోహార్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ( జేఎన్టీయూహెచ్) వారిచే అటానమస్ హెూదా ఈరోజు ఐదు సంవత్సరాలకు అటానమస్ హెూదా కల్పిస్తూ లెటర్ పొందడం జరిగింది ఈ అటానమ స్టేటస్ పొందినందుకు గాను సోమవారం కళాశాలలో అటానమస్ హెూదాకు సంబంధించిన లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థుల మధ్య ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ, పెద్దపల్లి మరియు మంచిర్యాల జిల్లా ప్రజలకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందించాలనే లక్ష్యంతో 2008లో ఈ ఇంజనీరింగ్ కళాశాలను కళాశాల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి గారు స్థాపించి అదేవిధంగా కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యచరణలో ఎందరో మంది విద్యార్థులను తయారు చేయడం జరిగింది అని , స్థాపించామనా నాటి నుండి, అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత ప్రమాణాలను పాటించి ఎన్ ఏ ఏ సి బి ౦౦ గ్రేడ్ సాధించామని, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి)చే అటానమస్ హెూదా పొందడం కాకుండా జెఎన్టియుహెచ్ కూడా అటానమస్ హెూదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇది గర్వించదగిన విషయం అని అన్నారు. ఈ గుర్తింపును సాధించేందుకు కృషి చేసిన కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు సహకరించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు సమానమైన విద్యను ఈ కళాశాలలో పొందే అవకాశం కల్పించడమే మా ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి జిల్లాలో అటానమస్ హెూదా పొందిన తొలి కళాశాల కావడం గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. అత్యున్నత విలువలతో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించి, వారిని మెరుగైన భవిష్యత్తుకు సిద్ధం చేయడమే తమ కళాశాల ముఖ్య లక్ష్యమని డా. అశోక్ కుమార్ వూట్ల గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మణి గణేష్, అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఏఓ సురేష్, చొప్పరి వంశీ, రాజీ రెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్ డాక్టర్ ఆరి ఫరాఫత్ ప్రభాకర్ స్వాతి డాక్టర్ అంబికా డాక్టర్ రామ్మోహన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట

# సామాజిక ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 17 :** సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. పెంచలయ్య సోమవారం ఎల్లారెడ్డిపేట సామాజిక ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తగిన వైద్యసేవలు అందించాలని కోరారు. వేసవి కాలంలో వడ దెబ్బతో వచ్చు రోగులకు తగిన వైద్యం సకాలంలో అందించాలని తెలిపారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి సమన్వయంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం సకాలంలో అందించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గారు కేటాయించిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట సామజిక ఆరోగ్య కేంద్రం లో అందిస్తున్న ఓపి మరియు ఐపి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డా. ప్రదీప్, డా. బాబు , డా. ఓంకార్ మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదులకు పుస్తకాల అందజేత



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఫిబ్రవరి 17 :** క్రిమినల్ కేసులకు సంబంధించిన నూతన చట్టాలకు చెందిన బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఏ పుస్తకాలను మెట్ పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి రూపొందించారు. సోమవారం మెట్ పల్లి న్యాయవాదులకు పుస్తకాలను మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అందజేశారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి క్రిమినల్ నూతన చట్టాలకు సంబంధించిన పుస్తకాలను అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు శంకర్ రెడ్డి, శేఖర్, గోపి, మారుతి, నర్సాగౌడ్, రాజేందర్, వలియోద్దీన్, రాజారామ్, చిరంజీవి, వేణు, చైతన్య, లక్ష్మణ్, అశోక్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్ లేకుండా ప్లాట్లు విక్రయించిన చర్యలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఫిబ్రవరి 17 :** ఈరోజు మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆదేశాలతో మెట్ పల్లి పరిధిలోగల లేఅవుట్ లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లలో హద్దు రాళ్ళను తొలగించినారు కమిషనర్ మాట్లాడుతూ లేఅవుట్ లేకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్న వాటిని గుర్తించి వెంకట్రావుపేట్ శివారు, వెల్లుల్ల రోడ్డు శివారు,,ఆరపేట శివారులో హద్దు రాళ్ళను తొలగించడం జరిగిందని తెలిపినారు లేఅవుట్ లేకుండా ఎవరు ప్లాట్లు విక్రయించిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఈ కార్యక్రమంలో టి పి ఓ రాజేంద్రప్రసాద్, టి పి ఎస్ అశోక్,లింబయ్య, ఎల్ముల శివకృష్ణ పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికోసం విజ్ఞన్నా యువసేన అండదండ

**-నిరంతర సేవా కార్యక్రమాల్లో అల్లం**
**-మంచం పట్టిన యువకుడికి చేయూతనిచ్చిన వినోద్ రెడ్డిసాయం**



**చురకలు ప్రతినిధి,పెద్దపల్లి ఫిబ్రవరి 17 :** పెద్దపల్లి విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లికి చెందిన నిట్టూరి కిరణ్ కుమార్ అనే పేషెంట్ కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. రెండు దశాబ్దాల కాలంగా నిరంతరం సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అల్లం వినోద్ రెడ్డి స్పందించి కిరణ్ కుమార్ కొద్దిగా రోజులుగా మంచానికి పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న యువకుడికి చేయూతనిచ్చారు. ఓ మిత్రుడు ద్వారా సమాచారం తెలుసుకున్న వినోద్ రెడ్డి చలించి నెల నెలమందులు సైతం కొనుక్కోలేని దీన స్థితిలో ఉన్న కిరణ్ కుమార్ వద్దకు స్వయంగా వెళ్లిన అల్లం వినోద్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి గమనించి.. విచారం వ్యక్తం చేసి విజ్ఞన్న యువసేన వంతుగా 5000 సాయాన్ని అందించారు. ఈ సందర్భం గా వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావుపై అపారమైన గౌరవంతో విజ్ఞన్న యువసేనను స్థాపించి ఆపదలో ఉన్నవారికి విజ్ఞన్న యువసేన పక్షానసహాయాన్ని అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో 20 ఏళ్లకు పైగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. విజ్ఞన్న యువసేన సేవా కార్యక్రమాలు మునుముందు ఉంటాయన్నారు. నిజమైన నిరుపేదలకు సాయం అందించడమే విజ్ఞన్న యువసేన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్, నిట్టూరి ప్రభుదాస్, అమృత ఆసంపల్లి బుచ్చయ్య, ఎడెల్లి రాములు, ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు విజ్ఞన్న యువసేన పక్షాన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి ప్రకటించారు.

# సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు

**-ప్రతీ విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి**
**-ఏరియా జీఎంలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లతో ముఖాముఖి సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సింగరేణి భవన్ హైదరాబాద్), ఫిబ్రవరి 17 :** సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమవారం ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికా బద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల,గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు. ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ,జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు లలిత్ కుమార్, సుధాకర్ రావు బి వెంకటయ్య ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో డీపీఓ వీర బుచ్చయ్య పర్యటన

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** రామగిరి మండలం రత్నాపూర్ లో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వీర బుచ్చయ్య పర్యటించారు. గ్రామపంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీకి వెళ్లి మొక్కల పెంపకమును పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను 100% పూర్తి చేయాలని ఆదేశించారు.



పచ్చదనము పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు. ఈయన వెంట పంచాయితీ సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

## చెట్టుపై నుండి పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శానబండ గ్రామానికి చెందిన కడారి లచ్చయ్య 48 అనునత డు ఆదివారం చింత చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కాలు జారి క్రిందపడి గాయాలు కాగా వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. చెగ్యాం గ్రామానికి చెందినఉప్పు బాబన్నఅనునతడిచింతచెట్టెక్కి చింతకాయలు కోస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని. మృతుడి భార్య కడారి భాగ్య పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్టు ఎస్ ఐ ఆర్, ఉమా సాగర్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 150 మంది పాల్గొనగా టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 65 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి,సురేష్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుశం శ్రీనివాస చారి, నూక రమేష్, కలవచర్ల మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజిపి పసుల కృష్ణ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి సోమవారం ఏజీపీ పసుల కృష్ణ తన ఆఫీసులో శాలువలు కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. ప్రెస్ క్లభ్ సీనియర్ జర్నలిస్ట్ ఎదురుగట్ల ముత్తయగౌడ్, బండారి బాల్ రెడ్డి, గౌరవ అద్యక్షులు దుంపెటి గౌరి శంకర్, ప్రదాన కార్యదర్శి శ్యామంతుల అనిల్ కుమార్ ,బురుక బాబ్జీ ప్రతినిధులు జగదిష్, నరేష్ రెడ్డి,షరిఫ్ కిషోర్,రవీ కాంత్ ,అందె బాలకృష్ణ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్, నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, గంట కార్తీక్ గౌడ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల రాజ్ కుమార్, బండ లింగంపల్లి దేవయ్య, గంట బుచ్చగౌడ్ తదితరులు పాల్గొని ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడి సెంటర్‌లో భ్రూణ హత్యలపై గర్భిణీలు, మహిళలకి అవగాహన

**చురకలు విలేఖరి,గొల్లపల్లి, ఫిబ్రవరి, 17 :** రాష్ట్రంలో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం నేటికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భ్రూణ హత్యలపై జగిత్యాల జిల్లా సఖి కేంద్రం ఉద్యోగి శారద స్థానిక మహిళలకుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భ్రూణ హత్యలపై పిసిపిన్డిటీ - 1994 లింగ నిర్ధారణ నిషేధ చట్టం ఉందని, భారతదేశంలో క్లిణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికే లింగ ఎంపిక పద్ధతులు, శిశువు గర్భంలో ఉన్నప్పుడే అబార్షన్ చేయడం లింగ నిష్పత్తి తగ్గుదల, బాలికల



సంక్షేమం. లింగ వివక్ష అంతం, బాలికల హక్కులపై అవగాహన కోసమే 2015 సం. నుండి బేటి బచావో - బేటి పడావో పథకం వచ్చిందని, మహిళల గర్భధారణకు ముందు లేదా తర్వాత లింగ ఎంపిక పద్ధతులను ఉపయోగించడాన్ని నిషేధించారని, సెక్స్ సెలెక్టివ్ అబార్షన్ కోసం ప్రినేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్ దుర్వినియోగం కాకుండా నివారించడం, పిండం యొక్క లింగాన్ని నిర్ణయించే ఉద్దేశంతో ఏ ప్రయోగశాల లేదా కేంద్రం లేదా క్లినిక్ అల్ట్రాసోనోగ్రాఫితో సహా ఏదైనా పరీక్షలను నిర్వహించ కూడదని, గర్భిణీ స్త్రీ కి లేదా ఆమె బంధువులకు పిండం యొక్క లింగ పద్ధతులు సంకేతాలు లేదా మరో పద్ధతి ద్వారా తెలియ కూడదు సి. ఏ మీడియా ద్వారా గాని లింగ నిర్ధారణకు సంబంధించిన ప్రకటనలు తెలిసేందుకు ఎవ్వరికి అనుమతి లేదని వారికి వివరించారు. జగిత్యాల జిల్లా తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహిస్తున్న 181, సఖి కేంద్రంలో అందించే ఐదు రకాల సేవలు గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి సూపర్వైజర్ జానకి, సూపర్వైజర్ జ్యోతి మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, కౌన్సిలర్ మానస అంగన్వాడీ టీచర్స్, కాలనీ మహిళలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఘనంగా బీరుపూర్ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం

**చురకలు విలేకరి బీర్ పూర్ ఫిబ్రవరి 17 :** భక్తుల హరి నామ సంకీర్తన లతో తడిసి ముద్దయ్యాయి జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం మైన గుట్టా పై వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా కీలక ఘట్టమైన రథోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా సోమవారం సాయంత్రం లక్షలాది మంది భక్తజనం మధ్య కన్నుల పండుగగా సాగింది ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి భక్తులు తరలిరావడంతో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ గుట్టలు గుట్టలు నరసింహుని నామస్మరంతో మారుమోగింది ఉదయం నుంచి భక్తుల తాకిడితో క్యూ లైన్లు లో బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసినప్పటికీ భక్తుల రద్దీతో చిన్న పిల్లలు వృద్ధులు స్వామీ వారి దర్శనానికి అవస్తలు పడవలసి వచ్చింది . ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి పల్లకిలో గరుడవాహనంపై కుర్చోపెట్టుకొని బోయిలు నెత్తిన ఏంతో కోగా భజభజంత్రీల మద్య గుట్టా పై నుంచి గుట్టా కిందకి దిగారు అనంతరం రథం ముందు హెూమం బలిహరణం తో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వివిధ పూలతో అలంకరించి రథం పై స్వామి వారు సతీసమేతంగా అసినులయ్యారు దీంతో రథోత్సవానికి తరలివచ్చిన భక్తజనం మంద్య రథాన్ని లాగుతూ నృసింహుని నామస్మరణతో మారుమోగగా స్వామి వారు రథం పై తిరిగారు శివాసత్తుల పూనకాలు దీటి మొక్కులు రథం కు ఎదురుగా భక్తులు తన్మయత్వంతో ఊగిపోతుండుడం అలరించింది జగిత్యాల కు చెందిన



రిటైర్మెంట్ పోలీసులు అధికారి మల్లయ్య వేషధారణ భక్తుల ను ఆకట్టుకుంది ఆలయ అర్చకులు సంతోషార్యులు మదుకుమార్ చార్యులు చిన్న సంతోష్ చార్యులు కార్యనిర్వహణాధికారి సంకుటాల శ్రీనివాస్ మాజీ ఎంపిపి మసర్తి రమేష్ మాజీ జడ్పీ టిసి సభ్యురాలు పాథ పద్మ రమేష్ మాజీ వైఎస్ ఎంపిపి బి లక్ష్మన్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చేర్పురి సుభాష్ యాదవ్ కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు కొల్ముల రమణ మాజీ సర్పంచ్ గర్సకుర్థి శిల్ప రమేష్ ఆలయ మాజీ ఆలయ చైర్మన్ లు ఎనగంటి సాగర్ గౌడ్ సుమన్ రమణా రావు గోడుగు కేశవులు వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పోలిస్ వారి అధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పోలిస్ లు బారి బందోబస్తు నిర్వహించారు.

# పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 17 :** పెద్దపల్లి పట్టణం కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు ఏర్పాటు చేశారు. లిపట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా గౌరవ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎమ్మెల్సీ భాను ప్రసాద్ , ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి బండారి శ్రీకాంత్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వూట్కూరి



నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృథా చేసుకోవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి పట్టభద్రులం దరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పట్టభద్రులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా

# శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 17 :** జగిత్యాల పట్టణంలోని శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయ 69వ త్రయాహ్నిక వార్షిక మహోత్సవం సందర్భంగా సోమవారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ అలివేలు మంగ శ్రీ పద్మావతి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆసీనులు చేసి స్వామి అమ్మవార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా పండితులు వేదమంతోత్సవాల మధ్య ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, రుద్రాంగి గోపాలకృష్ణ శర్మ, సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ రుద్రాంగి శశిధర్ శర్మ, నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించుటానికి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి నిర్ధానంద భక్తులయ్యారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వామి అమ్మవార్ల కళ్యాణ అక్షంతలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రవి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ఆర్ దేశాయ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, టీవీ సూర్యం, గుండేటి రాజు, డాక్టర్ గోపాల చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అందరి సహాయ, సహకారాలతో ఈ స్థాయికి ఎదిగినాను : డిసిటిఓ మాదయ్య



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి, 17 :** సోమవారం రోజు కరీం నగర్ పట్టణంలో టీఎన్జీవోస్ ఉద్యోగ భవన్ లో వాణిజ్య పనుల శాఖ జా యింట్ కమిషనర్ కార్యాలయం ఆవర ణములో జరిగిన జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖలు మేనేజర్ గా పనిచేస్తున్న మాధయ్య పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వాణిజ్య పనుల శాఖ లో పనిచేస్తున్న ఉద్యోగ సోదర సోదరీలు అందరూ కలిసి మెలిసి ఉంటూ ఈ శాఖలో పని చేసేటప్పుడు ప్రభుత్వ ఖజానాకు రెవెన్యూ తేవడానికి ప్రతి ఒక్కరు ఎంతో కృషి చేస్తున్నారు అలాంటప్పుడు ఈ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలన పరిష్కరించటంలో తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజ్వి ఎంతో కృషి చేస్తున్నారు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించడానికి కృషి చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరినారు ఈ సందర్భంగా మేనేజర్ మాదయ్య 60వ సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాధయ్య మాట్లాడు తూ ఈ శాఖలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు ప్రతి ఒక్కరు నాకు సహకరిస్తున్నారు అలాంటివారికి నా తరపున వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను మాధయ్య అన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ ఇంచార్జ్ జాయింట్ కమిషనర్ కే రవి కుమార్ డిప్యూటీ కమిషనర్ మధుసూదనాచారి అసిస్టెంట్ కమిషనర్ లు కవిత చరణ్ శైలజ డి సి టి ఓ లు తిరుపతి కరీంనగర్ ఉమ్మడి జిల్లాల తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు జి బిక్షపతి జగన్మోహన్ రెడ్డి మహమ్మద్ సలావుద్దీన్ అనిల్ కుమార్ ప్రవీణ్ రెడ్డి ముప్పిడి శ్రీనివాస్ రజిత అనిత సునీత కృష్ణవేణి మహమ్మద్ అహ్మద్ హుస్సేన్ సాయిలు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.